



# కరెంట్ మీటర్

**1** టీ20 క్రికెట్ మ్యాచుల్లో 150 విజయాలు నమోదు చేసుకున్న తొలిజట్టుగా ఏ జట్టు రికార్డు సాధించింది?

**2** జంతువుల వేటపై పరిమితులు విధించాలని ఐరోపాదేశం జర్మనీ పిలుపునిచ్చింది. దీంతో ఓ ఆఫ్రికా ఖండ దేశం ఇరవై వేల ఏనుగులను జర్మనీకి ఎగుమతి చేస్తామని భయపెట్టింది. ఆ దేశం ఏది?

**3** భారతదేశం, శ్రీలంక మధ్య ఒప్పందం మేరకు బదిలీ అయిన ఓ నిర్జనమైన దీవి వార్తల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ దీవి పేరేంటి?

**4** పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తగ్గించడానికి అమెరికా శాస్త్రవేత్తలు ఓ కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. వాతావరణాన్ని ప్రభావితం చేసే ఈ ప్రయోగానికి ఏమని పేరుపెట్టారు?

**5** ఏ దేశంలోనైనా పరిపాలన అదుపుతప్పితే, ఏదైనా సంక్షోభం తలెత్తితే అత్యవసర పరిస్థితి విధిస్తారు. కానీ ఆఫ్రికా ఖండానికి చెందిన ఓ దేశం ప్రజలు మత్తులో జోగుతున్నారని అత్యవసర పరిస్థితి విధించింది. ఈ పరిస్థితి ఏ దేశంలో తలెత్తింది?

**6** చంద్రయాన్– 3 ప్రయోగంతో భారత్ చందమామ దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రాజెక్ట్ ఎంతోమంది జీవితాల్ని మార్చివేసింది. మైసూర్‌కు చెందిన కేన్స్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ 'ఫోర్బ్స్ బిలియనీర్స్– 2024' జాబితాలో చోటు దక్కించుకున్నారు? ఆయన ఎవరు?

**7** 'మీన్ గర్ల్స్' సినిమాలో తన నటనతో అలరించిన ఓ తెలుగు అమ్మాయి, ఇండియన్ అమెరికన్ నటిని ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీ 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా ప్రకటించింది. ఆమె ఎవరు?

**8** ఫ్రాన్సులో జరిగే మాంటె కార్లో మాస్టర్స్ టెన్నిస్ పోటీల్లో మెయిన్ డ్రాకు అర్హత సాధించిన తొలి భారతీయుడిగా వార్తల్లో నిలిచిన ఆటగాడు ఎవరు?

**9** భూమ్మీద అత్యంత వృద్ధుడైన 114 ఏండ్ల వెనెజులా దేశానికి చెందిన వ్యక్తి ఏప్రిల్ 2వ తేదీనాడు మరణించారు. ఈ మేరకు గిన్నిస్ రికార్డు కూడా సాధించిన ఆ వృద్ధుడి పేరేంటి?

**10** ఇటీవల తైవాన్ దేశంలో రిక్టర్ స్కేల్‌పై 7.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీంతో అక్కడ ఎన్నో భారీ నిర్మాణాల పునాదులు కదిలిపోయాయి. అయితే ఓ ఆకాశ హర్మ్యం మాత్రం చెక్కుచెదరకుండా నిలబడింది. అది ఏది?





## జవాబులు

1. ముంబయి ఇండియన్స్
2. బోట్సువానా (ఇక్కడ ఏనుగుల సంఖ్య లక్షముప్పై వేలు ఉంటుంది)
3. కచ్చతీవు
4. మెరైన్ క్లౌడ్ బ్రైటెనింగ్
5. సియెరా లియోన్
6. రమేశ్ కున్హికన్నన్
7. అవంతిక వందనపు
8. సుమిత్ నాగల్
9. జువాన్ విన్సెంట్ పెరెజ్ మోరా
10. 101 అంతస్తుల తైపీ– 101